



# మహేశ్ బాబు ఎస్ఎస్ఎంబీ 29 కోసం జక్కన్న కొన్న పుస్తకాలు ఇవే..!

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ ఎస్-ఎస్ఎంబీ 29 ). ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా ఇంటర్నేషనల్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఈ సినిమా రాబోతుందని ఇప్పటివరకు వచ్చిన అప్‌డేట్స్ చెబుతున్నాయి. తాజాగా బయటకు వచ్చిన వార్త ఒకటి ఈ విషయంపై మూవీ లవర్స్‌కు ఫుల్ క్లారిటీ ఇచ్చేస్తుంది ఇంతకీ అదేంటనుకుంటున్నారా..? ఈ సినిమా కోసం జక్కన్న రెండు పాపులర్ పుస్తకాలను రెఫరెన్స్‌గా తీసుకోబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఆఫ్రికన్ రైటర్ విల్బర్ స్మిత్ రాసిన పుస్తకాల రైట్స్‌ను రాజమౌళి కొనుగోలు చేశాడన్న వార్త ఇప్పుడు టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగా మారింది. మూవీ లవర్స్ ఇంకేంటి ఆ రెండు పుస్తకాలపై మీరూ ఓ లుక్కేయండి మరి ఈ చిత్రాన్ని గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రంలో కథానుగుణంగా హాలీవుడ్ స్టార్‌తోపాటు వివిధ భాషలకు చెందిన పాపులర్ యాక్టర్లు కనిపించబోతున్నారని ఇన్‌సైడ్ టాక్ ఎస్ఎస్ఎంబీ కోసం రామోజీఫిలిం సిటీలో రూ.100 కోట్ల ఖర్చుతో భారీ సెట్ వేశారన్న వార్త కూడా ఇప్పటికే ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రాన్ని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని జక్కన్న టీం భావిస్తుందట. ఈ సినిమా కోసం మహేశ్ బాబు ఇప్పటికే లాంగ్ హెయిర్‌తో స్టైలిష్ లుక్‌లోకి మేకోవర్ అయ్యాడని తెలిసిందే.

# అలాంటి మగాళ్లు కూడా ఉన్నారు.. నమ్మితే అంతే..

## – నెటిజన్ కు రష్మిక రిప్లై..



ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ హీరోయిన్?గా చేతినిండా సినిమాలతో దూసుకుపోతుంది నేషనల్ క్రష్ రష్మిక మందన్నా. ఇటీవలే యానిమల్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఈ బ్యూటీ ఇప్పుడు పుష్ప 2, గర్ల్ ఫ్రెండ్, రెయిన్ బో చిత్రాల్లో నటిస్తుంది. ప్రస్తుతం ఈ మూవీ చిత్రాలు శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నాయి. అటు వరుస చిత్రాలతో బిజీగా ఉంటున్న రష్మిక.. ఇటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్. ఎప్పటికప్పుడు మూవీ అప్డేట్స్, ఫోటోషూట్స్ షేర్ చేస్తుంటుంది. అలాగే కొన్నిసార్లు నెట్టింట అభిమానుల పోస్టులకు రిప్లై ఇస్తుంటుంది. తాజాగా ఓ నెటిజన్ చేసిన పోస్టుకు ఆసక్తికర ఆన్సర్ ఇచ్చింది రష్మిక. ఇటీవల యానిమల్ సినిమాలో గీతాంజలి పాత్రలో తనదైన నటనతో ప్రశంసలు అందుకుంది రష్మిక బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.900 కోట్లు రాబట్టిన ఈ సినిమాపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా రణబీర పాత్రపై ఆగ్రహం చూపించారు. ఇందులో స్త్రీలను తక్కువ చేసి చూపించారని ఆరోపణలు వచ్చాయి. కానీ రష్మిక నటనకు మంచి మార్కులే పడ్డాయి. ఇదిలా ఉంటే.. ఈ సినిమాలో రణబీర్ తన భార్య గీతాంజలిని ప్రేమించి పెళ్లి చేసుకుంటాడు. కానీ ఆ తర్వాత ఆమెను జోయాను ప్రేమిస్తాడు. ఇందుకు సంబంధించిన వీడియోను షేర్ చేస్తూ "గుర్తుంచుకోండి. మనిషిని నమ్మడం కంటే భయంకరమైనది ఏదీ లేదు" అంటూ యూజర్ క్యాప్షన్ ఇచ్చారు ఇక పోస్టుపై రష్మిక స్పందిస్తూ.. "కరెక్షన్.. స్టుపిడ్ ను నమ్మితే భయంకరం. చాలా మంది మంచి పురుషులు కూడా ఉన్నారు. వారిని నమ్మడం కూడా ప్రత్యేకమే" అంటూ లవ్ ఎమోజీని షేర్ చేసింది. ప్రస్తుతం రష్మిక కామెంట్ నెట్టింట వైరలవుతుంది. ఇదిలా ఉంటే రష్మిక నటిస్తున్న పుష్ప 2 చిత్రం త్వరలోనే రిలీజ్ కానుంది. డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ నటిస్తున్న ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి.



# అందరికీ నచ్చేలా హనీమూన్ ఎక్స్‌ప్రెస్

అన్ని రకాల ఎమోషన్స్ ఉన్న పాత్ర చేయాలనే నా కోరిక 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' సినిమా ద్వారా తీరింది. ప్రేమికులు, పెళ్లాడబోయేవాళ్లు, పెళ్లాడిన కొత్తజంటలు, ఇరవైఏళ్లుగా కలిసి బతుకుతున్న దంపతులు.. ఇలా ప్రతి ఒక్కరికీ నచ్చేలా ఈ సినిమా ఉంటుంది. ఆద్యంతం వినోదభరితంగా దర్శకుడు బాలరాజశేఖరుని ఈ చిత్రాన్ని రూపొందించారు' అన్నారు హీరో చైతన్యరావు. ఆయన కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్'. హెబ్బాపటేల్ కథానాయిక. బాల రాజశేఖరుని దర్శకత్వంలో కేకేఆర్, బాలరాజ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ నెల 21న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో చైతన్యరావ్ మాట్లాడారు. ' 30 వెడ్స్ 21' చైతన్యరావ్, 'కుమారి 21ఎఫ్' హెబ్బాపటేల్.. డిఫరెంట్ ఇమేజ్‌లు ఉన్న వీరిద్దరూ జంటగా నటించడమే ఈ సినిమా ప్రత్యేకత. కంటెంటే ఈ సినిమా ప్రధాన బలం. చక్కని రొమాంటిక్ కామెడీ మూవీ ఇది. దానికి తగ్గట్టే కల్యాణీ మాలిక్ అద్భుతమైన పాటలు ఇచ్చారు. తప్పకుండా ఈ సినిమా ప్రేక్షకాదరణ పొందుతుంది' అని దర్శకుడు నమ్మకం వెలిబుచ్చారు. నా నటజీవితంలో ఆసక్తికరమైన ప్రయాణం ఈ సినిమా అని హెబ్బాపటేల్ చెప్పారు. ఇంకా చిత్ర బృందం మొత్తం మాట్లాడారు

# మెగాస్టార్ సినిమా సైన్ చేసిన సమంత..

సమంత ఏం చేస్తున్నారు..? కొత్త సినిమాలకు ఎందుకు సైన్ చేయట్లేదు..? ఇంకా అనారోగ్యంగానే ఉన్నారా..? పైగా మొన్నటికి మొన్న డాక్టర్ సెషన్ కూడా అయిపోయిందన్నారు.. ఇలాంటి పరిస్థితుల్లో సమంతను మళ్లీ స్క్రీన్ మీద చూడగలమా లేదా..? ఇలా ఎన్నో ప్రశ్నల మధ్య సమాధానం ఇచ్చేసారు సమంత. ఏకంగా మెగాస్టార్ సినిమాకు సైన్ చేసారు ఈ బ్యూటీ. ఖుషీ తర్వాత మళ్లీ స్క్రీన్ మీద కనిపించలేదు సమంత. కనీసం నెక్స్ట్ ప్రాజెక్ట్ ఏంటో కూడా చెప్పలేదు. ఒప్పుకున్న వరకు పూర్తి చేసి.. హెల్త్‌పై ఫోకస్ చేసారు ఈ బ్యూటీ. పైగా సద్గురు ఆశ్రమానికి వెళ్లి ఆధ్యాత్మిక చింతనలో కనిపించారు. ఈమె తీరు చూసాక.. ఇప్పట్లో సినిమాలు చేయడం కష్టమే అనుకున్నారు కానీ అంతలోనే కొత్త సినిమాకు ఓకే చెప్పారు స్యామ్ కొన్ని రోజులుగా కేవలం యాడ్స్ మాత్రమే చేస్తున్నారు సమంత. అది కూడా సౌత్ కాదు.. బాలీవుడ్ నటులతోనే కమర్షియల్స్‌లో నటిస్తున్నారు. అయితే చాలా నెలల తర్వాత తనకు లైఫ్ ఇచ్చిన దర్శకుడి కోసం సౌత్ సినిమా ఓకే చేసారు సమంత. ఏ మాయ చేసావే, ఎటో వెళ్లిపోయింది మనసు లాంటి సినిమాల తర్వాత గౌతమ్ మీనన్‌తో సినిమా చేయబోతున్నారు స్యామ్ మమ్ముట్టి హీరోగా గౌతమ్ మీనన్ ఓ యాక్షన్ థ్రిల్లర్ తెరకెక్కిస్తున్నారు. ఇందులో సమంత హీరోయిన్‌గా నటిస్తున్నారు. జూన్ 15 నుంచి రెగ్యులర్ షూట్ మొదలు కానుంది. 20 నుంచి సమంత, మమ్ముట్టి జాయిన్ కానున్నారు ఈ సినిమాతోనే మలయాళ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తున్నారు సమంత. గౌతమ్ మీనన్ కోసమే సౌత్ సినిమా చేస్తున్నారా లేదంటే ఇకపై కంటిన్యూ అవుతారా అనేది త్వరలోనే తేలనుంది.






# సెప్టెంబర్‌లో దేవర

ఎన్టీఆర్ 'దేవర' చిత్రం ముందస్తుగా ప్రకటించినట్లు అక్టోబర్ 10వ తేదీన కాకుండా రెండు వారాల ముందుగా సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. కొరటాల శివ దర్శకత్వంలో అత్యుత్తమ సాంకేతిక హంగులతో హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో సైఫ్అలీఖాన్ కీలక పాత్రను పోషిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది ౦ండు భాగాలుగా ఈ సినిమాను రూపొందిస్తుండగా.. తొలిభాగం సెప్టెంబర్ 27న విడుదలకానుంది. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్, ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించిందని, ఎన్టీఆర్ మునుపెన్నడూ చూడని శక్తివంతమైన పాత్రలో కనిపిస్తారని చిత్ర బృందం పేర్కొంది. ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో, నరైన్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ఆర్.రత్నవేలు, ప్రొడక్షన్ డిజైనర్: సాబుసిరిల్, నిర్మాతలు: మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె, దర్శకత్వం: కొరటాల శివ.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com